

keratam.in

www.digital.keratam.in

కెరటం

మంగళవారం, 31 జనవరి 2023

పేజీలు 08

## గ్రామాలు సర్వతోముఖాభివృద్ధికి

# ప్రభుత్వం కృషి

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

- గ్రామాల్లో గుణాత్మక మార్పునకు శ్రమిస్తున్న సీఎం కేసీఆర్
- గిరిజన ప్రాంతాలలో విస్తృతంగా పర్యటన
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వ విప్ రేగా కాంతారావు శంకుస్థాపన



**శామ్, జనవరి30(కెరటం ప్రతినిధి)**

గ్రామాలు సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని, గ్రామాల్లో గుణాత్మక మార్పునకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నిరంతరం శ్రమిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండల కేంద్రంలో ఆళ్లపల్లి నుంచి వెంకటాపురం బీటీ రోడ్డు రూ.7 కోట్ల 75 లక్షలు, పెద్ద వెంకటాపురం బ్రిడ్జి రూ.3 కోట్ల 50 లక్షలు, సీతానగరం బ్రిడ్జి రూ.5 కోట్ల 25 లక్షలు, బోడయికుంట బ్రిడ్జి రూ.4 కోట్ల 12 లక్షలు, అభివృద్ధి పనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సోమవారం శంకు స్థాపన చేయడం జరిగింది. అదేవిధంగా 50 లక్షల రూపాయల నిర్మించు కున్న 9 సీసీ రోడ్లను ప్రారంభోత్స వాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సర్కార్ హయాంలో పల్లెలు అభివృద్ధిలో దూసుకుపోతున్నాయని అన్నారు. గ్రామాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించి ప్రజాసంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేయడం హర్షనీయమని ఆయన కొనియాడారు. రానున్న రోజులలో వ్యవధిలో గ్రామాల రూప రేఖలు మారుతాయని ఆయన అన్నారు. తెలంగాణ సర్కార్‌లో అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలతో ముందుకు పోతున్నదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తున్నదని అన్నారు, రైతు బీమా, రైతు బంధు పథకాలతో రైతులను ఆదుకుంటుంద న్నారు, గ్రామాభివృద్ధికి భారీగా నిధులు వెచ్చిస్తున్నదని తెలిపారు. దళితులను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది అన్నారు. ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ పథకాలతో రాష్ట్రం పురోగతి సాధిస్తూ దేశానికి ఆదర్శంగా నిలవడం సీఎం కేసీఆర్ ప్రభుత్వ గొప్పతనం అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





### ప్రతి కాంగ్రెస్ కార్యకర్తా

# గాంధీ వారసులే

- గాంధీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలి
- రాహుల్ పాదయాత్రతో దేశ రాజకీయాల్లో పెనుమార్పు
- టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు
- నియోజకవర్గంలో గాంధీ వర్ధంతి
- రాహుల్ పాదయాత్ర విజయవంతం పట్ల సర్వమత ప్రార్థనలు చేసిన నాగా సీతారాములు

4



3

### ఆర్డీవోపై చర్యలు తీసుకోవాలి

**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

# తుది శ్వాస వరకు ప్రజలకు సేవ చేస్తా



- సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం
- పేదింటి ఆడపడుచు బిడ్డలకు అండగా సీఎం కేసీఆర్
- కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు
- 77మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

2

## సమైక్యత, సహనంతో కూడిన

# దేశాన్ని నిర్మించుకుందాం



**శామ్, జనవరి30(కెరటం ప్రతినిధి)**

సమైక్యత, సహనంతో కూడిడి దేశాన్ని నిర్మించుకునేందుకు ప్రతిఒక్కరు తమవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని, అప్పుడే నాటి మహానీయుల ఆశయాలను నెరవేర్చినవారమవుతామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని అశోకనగర్ కాలనీ, ఎదురుగడ్డ గ్రామ పంచాయతీల స్థాయి ప్రజాచైతన్య సదస్సులు ఆయా పంచాయతీ కేంద్రాల్లో సోమవారం జరిగాయి. సదస్సులకు ముఖ్యఅతిథిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ బిజెపి, ఆర్ఎస్ఎస్, భజరంగ్ దళ్ వంటి సంస్థలు ప్రజలమధ్య మతంపేరుతో విద్వేశాలు రెచ్చగొట్టి పబ్బంగడుపుకునే కుట్రలకు పాల్పడుతున్నాయని, ఇలాంటి మతోన్మాద శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలకు చెందాల్సిన జాతీయ సంపదను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు కట్టబెడుతోందని, దేశాన్ని లూటీ చేస్తున్న కేంద్ర సర్కార్ చర్యలను ప్రతిఘటించకపోతే భవిష్యత్తు తరాలు మనను క్షమించబోమన్నారు. ఎందరో త్యాగదనులు, మహాత్ముల ఆశయాల సాధన దిశగా అడుగులు వేయాల్సిన ఉందని అన్నారు. ప్రజలకు కనీస మౌలిక అవసరాల కల్పన, సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం కృషి చేసేందుకు కమ్యూనిస్టు పార్టీ ప్రజల్లో మమేకమై ఉంటుందని స్పష్టం చేశారు. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో అనాదిగా ప్రజలు సిపిఐని ఆదరిస్తున్నారని, అనునిత్వం ప్రజల వెన్నంటి ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని, సిపిఐ అందిస్తున్న సేవల ఫలితంగానే ప్రజలు ఆదరిస్తున్నారని, వారి నమ్మకానికి అనుగుణంగా ప్రజల్లో మరింత మమేకమవుతామని పునరుద్ఘాటించారు. 2014కు పూర్వం జరిగిన అభివృద్ధి మినహా నియోజకవర్గంలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని, ప్రజలు కనీస మౌలిక వసతులకు నోచుకోని పరిస్థితులు ఉన్నాయన్నారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఆసరా పింఛన్లు, రేషన్ కార్డులు వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతీ పేదవాడికి దక్కేలా కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు చొరవ తీసుకోవాలని, ప్రజలను చైతన్యవంతం చేసి అవసరమైన పరిస్థితిలో అధికార యంత్రాంగం, ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకు ఉద్యమబాట పట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం జాతిపతి మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని గాంధీ చిత్రపఠానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఐ మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సదస్సులలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు గుత్తుల సత్యనారాయణ, వై.శ్రీనివాసరెడ్డి, జిల్లా సమితి సభ్యులు కె.తర్నకుమారి, ఎం.ధనలక్ష్మి, నాయకులు నూనావత్ గోవిందు, జర్పుల మురళి, మున్నా ధనుంజర్రావు, పోశం, సాధిక్, చలమల సత్యం, మహేష్, సైదులు, బైకాని కృష్ణ, బోళ్ళ లక్ష్మారెడ్డి, షాహిన్, శంకర్, ఐలయ్య, రజియా, లక్ష్మి, పడిగే ఎర్రయ్య, నాగేశ్వర్రావు, రమేష్, బోళ్ళ లక్ష్మారెడ్డి, బైకాని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

- **విద్వేశాలు సృష్టించి పబ్బంగడుపుకునే శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
- **కార్పోరేట్ల పరమవుతున్న జాతీయ సంపదను సమిష్టి ఉద్యమాలతో కాపాడుకుందాం**
- **కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రజాదరణకు కొదువలేదు**
- **ప్రజల నమ్మకానికి అనుగుణంగా సేవలందిస్తాం**
- **పంచాయతీల స్థాయి ప్రజాచైతన్య సదస్సుల్లో కూనంనేని**







# తుది శ్వాస వరకు ప్రజలకు సేవ చేస్తా

శామ్, జనవరి30(కెరటం ప్రతినిధి)

తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శమని, పేదింటి ఆడపడుచు బిడ్డలకు అండగా సీఎం కేసీఆర్ నిలుస్తున్నారని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు అన్నారు. కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో కొత్తగూడెం మున్సిపాలిటీ 36 వార్డులకు సంబంధించి సుమారు 77,8,925 లక్షల రూపాయలు 77 కళ్యాణ్ లక్ష్మి చెక్కులను స్వయంగా తన చేతుల మీదిగా లబ్ధిదారులకు కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి పథకం పేద ఆడపడుచు బిడ్డలకు అండగా ఉంటుం దని, ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శమని, కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చిన అండగా ఉంటానని, తన తుది శ్వాస వరకు ప్రజలకు సేవ చేస్తానని అన్ని ఎమ్మెల్యే వనమా. ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి,



తహసీల్దార్ రామకృష్ణ, ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, కౌన్సిలర్లు కోలాపురి ధర్మరాజు, పరమేష్ యాదవ్, అంబుల వేణు, నలిని జయంతి మసూద్, సుజాత, కూర పాటి విజయలక్ష్మి, గుమ్మడిల్లి కళ్యాణి, వనచర్ల విమల, పల్లపు లక్ష్మణ్, శ్రీనివాస్ రెడ్డి, తంగేళ్ల లక్ష్మణ్, కంచర్ల జమలయ్య, నేరెళ్ల సమైక్య, మునిగడప పద్మ, విజయ్, సత్య నారాయణ చారి, మండల ఆమని, తలుగు అనిల్, భుఖ్య శీను, బిఆర్ఎస్ నాయకులు ఎం.ఏ.రజాక్, మసూద్, దుర్గ, భవాని, అశోక్,విజయ్, పిల్లి కుమార్, కూరగాయల శీను, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రెవెన్యూ సిబ్బంది, కళ్యాణ్ లక్ష్మీ లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే వనమానీ సన్మానించిన సిపిఐ కౌన్సిలర్లు

కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో కొత్తగూడెం మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు 115 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించినందుకు కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుకి మున్సిపల్ సిపిఐ కౌన్సిలర్‌లు శాలువా కప్పి ఘన సన్మానం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో మున్సి పల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరెడ్డి, కంచర్ల జమలయ్య, సత్యనా రాయణ చారి, విజయ్, నేరెళ్ల సమైక్య, మునిగడప పద్మ, భుఖ్య శీను, మాచర్ల శీను, పిడుగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

- **తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం**
- **పేదింటి ఆడపడుచు బిడ్డలకు అండగా సీఎం కేసీఆర్**
- **కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు**
- **77మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ**

## పెన్షన్ అదాలత్, ట్రైపార్టైట్

# కోఆర్డినేషన్ కమిటీ సమావేశం

**శామ్, జనవరి30(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ఏరియాలో జిఎం ఆఫీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు పెన్షన్ అదాలత్ మరియు ట్రైపార్టైట్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కన్ రమేష్ ముఖ్యఅతిథిగా, సీఎంపిఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ ఎమ్ కనకమ్మ విశిష్ట అతిథిగా, కొత్తగూడెం ఏరియా టీబీజీకేఎస్ గుర్తింపు సంఘం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ప్రత్యేక ఆహ్వానితులుగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియాలో పనిచేయుచున్న ఉద్యోగస్తుల పెన్షన్, సీఎం పిఎఫ్ రిఫండ్ గురించి సమస్యలను సంబంధిత మైన్స్ అండ్ డిపార్ట్మెంట్స్ ఉన్నతాధికారులు, సీనియర్ పిఓలు, సంబంధిత సిబ్బందితో చర్చించడం జరిగినది. పదవీ విరమణ





పొందుతున్న ఉద్యోగస్తుల సీఎం పిఎఫ్ రిఫండ్, పెన్షన్ అమౌంట్‌ను త్వరితగతిన వారి బ్యాంకులలో క్రెడిట్ కావడానికి కావలసిన డాక్యుమెంట్లను, సూచనలను సీఎం పిఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ సూచించడం జరిగినది. అలాగే కొత్త సీఎం పిఎఫ్ నామినేషన్ ఫామ్ మార్చడం జరిగినదని, మార్చిన నామినేషన్ ఫామ్‌ను పనిచేస్తున్న ఉద్యోగులు అందరూ విధిగా అప్డేట్ చేసుకోవాల్సిందిగా సూచించారు. అదేవిధంగా పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగి సీఎం పిఎఫ్ క్లైమ్ పంపేముందు వారి ఫార్మర్ ఆర్ సర్వైవర్ బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీని విధిగా జతపరచవలనని దీనివలన ఏదైనా కారణం వలన పదవి విరమణ పొందిన ఉద్యోగి మరణించినట్లయితే వారి నామిని అనగా భార్యకు పెన్షన్ చెల్లించడంలో ఎటువంటి జాప్యం లేకుండా త్వరితగతిన సెటిల్మెంట్ జరుగునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేశ్, టిబిజికేఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఏం డి రజాక్, ఎస్ఓ టూ జి యమ్ ఆర్ నారాయణ రావు, డిజిఎం పర్సనల్ పి.సామ్యూల్ సుధాకర్, టి.రాజశేఖర్, డీవైజీఎం (ఫైనాన్స్), సీఎం పిఎఫ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి, సీఎం పిఎఫ్ ఆఫీస్ సిబ్బంది, సీనియర్ పిఓలు మజ్జి మురళి, జి.సుధాకర్, ఆఫీసు సిబ్బంధి, సీనియర్ అసిస్టంట్ వి.వెంకట రమణ, కొత్తగూడెం ఏరియాలోని ఆల్ మైన్స్ డిపార్ట్మెంట్ ఫిట్ సెక్రటరీలు, కొత్తగూడెం ఏరియాలోని ఇతర యూనియన్ ప్రతినిధులు, ఎస్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సిహెచ్ సాగర్, కమ్యూనికేషన్ కొఆర్డినేటర్ కె.శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.






## దివ్యాంగులకు, వృద్ధులకు ప్రత్యేక ప్రజావాణి ఏర్పాటు చేయాలి

- టివిపిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు సతీష్ గుండపునేని
- ప్రజావాణిలో కలెక్టర్‌కు సమస్యలు వివరించడానికి రెండున్నర గంటలు నిరీక్షించిన దివ్యాంగులు, వృద్ధులు

**శామ్, జనవరి30(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తమ సమస్యలను వివరించటానికి విచ్చేసిన దివ్యాంగులను, వృద్ధులను రెండున్నర గంటలు అధికారులు నిరీక్షింపజేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సుమారు 11 గంటలకు వచ్చిన దివ్యాంగులు వృద్ధులు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలవడానికి సుమారు 1:40 నిమిషాల వరకు నిరీక్షింప చేయడాన్ని దివ్యాంగులు, వృద్ధులు తీవ్రంగా ఖండించారు. ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం(టి వి పిఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు సతీష్ గుండపునేని దివ్యాంగుల కోసం, వృద్ధుల కోసం ప్రతి నెల ప్రత్యేక ప్రజావాణి ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరించాలని, అదేవిధంగా భద్రాచలం, అశ్వరావుపేట నియోజకవర్గాలకు రావాల్సిన బ్యాటరీ ట్రై సైకిల్లను తక్షణమే వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేశం, రజియా సుల్తానా, వెంకటేశ్వరరావు, లాలు ఇతరులు పాల్గొన్నారు.



## ఆర్డీవోపై చర్యలు తీసుకోవాలి

**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

**శామ్, జనవరి30(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ఆర్డీఓ పై చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు.సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి ఆర్డీవో పై చర్యలు తీసుకోవాలని చెవులో పువ్వులు పెట్టుకుని నిరసన తెలిపి అనంతరం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్‌కి పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం రెవెన్యూ డివిజనల్ అధికారిగా స్వర్ణలత బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్, పాల్వంచ మండలాల్లో ఏజెన్సీ నిబంధనలకు వ్యతిరేకంగా, పంచాయతీ రాజ్ చట్టాలకు విరుద్ధంగా వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా భూబదలాయింపు చేసి పరోక్షంగా వెంచర్లు వేసిన వారికి సహకరించే విధంగా వ్యవహారించిన ఆర్డీవోపై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా వారు చేసిన భూబదలాయింపులో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని పిర్యాదు చేసినట్లు, జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రిలలో వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలని కోరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి,అల్లకొండ శరత్,పాల్వంచ మండల అధ్యక్షుడు జెట్టి ఆనందరావు,నాగుల రవికుమార్,వంగా రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.







# ప్రతి కాంగ్రెస్ కార్యకర్తా గాంధీ వారసులే

- గాంధీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలి
- రాహుల్ పాదయాత్రతో దేశ రాజకీయాల్లో పెనుమార్పు
- టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు
- నియోజకవర్గంలో గాంధీ వర్ధంతి
- రాహుల్ పాదయాత్ర విజయవంతం పట్ల సర్వమత ప్రార్ధనలు చేసిన నాగా సీతారాములు

**శామ్, జనవరి30(కెరటం ప్రతినిధి)**

కాంగ్రెస్ పార్టీలో ప్రతి కార్యకర్త గాంధీ వారసుడని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. సుజాతనగర్ మండల కేంద్రంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించి జాతీయ పతాకం ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి మహాత్మాగాంధీ చేసిన సేవలను స్మరించుకోవడానికి వర్ధంతిని జరుపుకుంటారనీ ఆయన భారతదేశంలోనే కాదు ప్రపంచమంతా గుర్తుండిపోతారని అన్నారు. గాంధి జీవిత కథ, సత్యం, అహింస, ప్రేమ సందేశం అనీ ఆయన మార్గదర్శకత్వంలో స్వాతంత్ర్యం కోసం చేతులు కలిపిన చాలా మందికి స్ఫూర్తినిచ్చాయని ఆ విలువలు నేటి కాలంలో, భవిష్యత్తులో కూడా సంబంధితంగా ఉంటాయని అన్నారు. స్వార్థం కోసం దేశాన్ని ముక్కలు చేస్తున్న కొంతమంది స్వార్థ రాజకీయ పార్టీలకు కాంగ్రెస్ పార్టీ గుణపాఠం చెబుతుందని అన్నారు. దేశాన్ని ముక్కలు కానియకుండా కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంటుందని అన్నారు.

రాహుల్ పాదయాత్ర విజయవంతం అయిన సందర్భంగా సుజాతనగర్ మండల కేంద్రంలో ప్రసిద్ధ శివాలయంలో, చర్చి, స్థానిక మసీద్ లో ప్రత్యేక పూజ, ప్రార్ధనలు నిర్వహించారు. రాహుల్ పాదయాత్ర ద్వారా రాబోయే రోజుల్లో దేశంలో మార్పు తథ్యమని, దేశంలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం



అవుతుందన్నారు. జోడో యాత్రలో భాగంగా రాహుల్ గాంధీతో నడవడం ఎంతో గొప్ప అనుభూతి నిచ్చిందని నాగా సీతారాములు తెలిపారు. తెలంగాణలో జరిగిన యాత్ర ప్రారంభం నుండి ముగింపు వరకు రాహుల్ గాంధీతో నడవడం జరిగిందని, రాహుల్ తో మాట్లాడడం ఎంతో స్ఫూర్తి నిచ్చిందని తెలిపారు. రాహుల్ గాంధీ చేపట్టిన కన్యాకుమారి టు కాశ్మీర్ ప్రారంభించిన భారత్ జోడోయాత్ర దిగ్విజయంగా 3,840 కిలోమీటర్లు కొనసాగడం లక్షలాది కార్యకర్తలకు పునరుత్తేజం కలిగిందని. కలలో కూడా ఊహించని విధంగా రాహుల్ గాంధీతో పాదయాత్రలో పాల్గొనడం...యాత్ర ముగింపునకు రావడం రాజకీయ మార్పుకు శ్రీకారం చుట్టిందన్నారు. తెలంగాణలో రాహుల్ గాంధీ పాదయాత్రలో కార్యకర్తలు, ప్రజలతో మమేకం కావడం కాంగ్రెస్ పార్టీనీ రాబోయే ఎన్నికల్లో గెలిపించేందుకు బాటలు వేసిందని రాహుల్ గాంధీకీ తెలంగాణలో లభించిన ఆదరణ.. గాంధీల కుటుంబం పైన ఉన్న ప్రేమకు నిదర్శమన్నారు. యాత్ర విజయవంత కావడంతో రాబోయే రోజుల్లో దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని చూడాలని యావత్ భారతదేశం యువత కోరుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, జిల్లా మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎండి కరీమ్ పాషా, ఓబీసీ సుజాతనగర్ నగర్ మండల అధ్యక్షులు కసనబోయిన లక్ష్మణ్, ఓబీసీ జిల్లా కన్వీనర్ కట్టెబోయిన శివ,సుజాతనగర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండేటి వెంకటరమణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మోదు.రాందాస్,చిమట చంద్రయ్య, తెల్లబోయిన వెంకటేష్, మాల బంజరు ఉపసర్పంచ్ జయమ్మ, యువ జన కాంగ్రెస్ జిల్లా సెక్రెటరీ తేజావత్ శ్రీనివాస్, యివజన కాంగ్రెస్ నాయకులు చిన లింగన్న, రాచబంటి. నాగరాజు, పెరుగు.వీరబాబు, రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

# కాబోయే దేశ ప్రధాని రాహుల్ గాంధీ

- కాంగ్రెస్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ
- టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణ
- ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి

**శామ్, జనవరి30(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గం బస్టాండ్ సెంటర్ రైటర్ బస్తి నందు గల జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణ అధ్వర్యంలో మహాత్మా గాంధీజీ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు ముందుగా ఏడవల్లి గాంధీ చిత్రపటం కి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు ప్రజలులందరూ అతన్ని మహాత్ముడిని, జాతిపిత అని గౌరవిస్తారు,సత్యం,అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు,సహాయ నిరాకరణ, సత్యాగ్రహం అతని ఆయుధాలు కొల్లాయి కట్టి చేత కర్రబట్టి నూలు వడకి మురికివాడలు శుభ్రం చేసి అన్నీ మతాలు కులాలు ఒకటే అని చాటిచెప్పాడు మన మహాత్ముడు మనం అందరం కూడా గాంధీ సిద్ధాంతాలు పాటించాలని ఏడవల్లి తెలిపారు.

**కాంగ్రెస్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ**

భారత్ జోడో యాత్రలో భాగంగా ఈ రోజు చివరి రోజు రాహుల్ గాంధీ చేపట్టిన మహొూతరమైన జోడో యాత్ర సందర్భంగా టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణ అధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జోడో యత్రని ఉద్దేశించి ఏడవల్లి కృష్ణ మాట్లాడుతూ ఎండకు ఎండుతు, వానకు తడుస్తూ,చలికి వణుకుతూ మన ప్రియతమా నేత ఎన్ని ఆటంకాలు వచ్చిన ఎన్ని అవరోధాలు ఎదురైన ఎవరికి భయపడకుండా భారత్ జోడో యాత్ర మొదలు పెట్టిన దగ్గర నుండి ప్రజల బాధలు తెలుసుకుం



టూ, వారికి భరోసా కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దేశం కోసం ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసింది ప్రజలకు చెప్పుకుంటు మరల అధికారంలోకి వస్తే ఏమి చేస్తుంది ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు అనేవి చెప్పుకుంటు 3570 కిలోమీటర్ల దూరం అవలీలగా నడిచిన యోధుడు రాహుల్ గాంధీ యాత్ర సాగిన రోజులలో రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి ప్రజా వేతిరెక విధానాలు,పేద బడుగు బలహీన వర్గాలను ఏవిధంగా అనగతొక్కుతున్నయో గుర్తు చేసుకుంటూ ముందుకు సాగారు,ఈ యొక్క యాత్ర కుల,మత, రాజకయాలకు అతీతంగా జరిగిందని,దేశం చాల క్లిష్ట పరిస్థితుల్లో ఉంది రాబోవు రోజుల్లో దేశానికి రాష్ట్రాలకు ఏటూ వంటి ఇబ్బందులు ఉండవు ఎందుకంటే రాబోయే పార్టీ కాంగ్రెస్...కాంగ్రెస్ పార్టీ తోనే దేశంలో ప్రజలకు,రాష్ట్రంలో ప్రజలకు నాయ్యం జరుగుతుందని ఏడవల్లి కృష్ణ తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, జిల్లా మాజీ యస్సీ సెల్ అధ్యక్షులు గున్నారపు నాగేందర్, ఎస్.ఏ జలీల్, లక్ష్మిదేవిపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్, పాల్వంచ పట్టణ బీసీ సెల్ అద్యక్షులు చారి, కాంగ్రెస్ నాయకులు వెలేటి వెంకటేశ్వర్లు, సుబ్బారెడ్డి, కొలిపక సత్యనారాయణ, ఫైజుద్దిన్, చంద్రగిరి సత్యనారాయణ, బత్తుల వెంకటేశ్వర రావు, రామ్ నాయక్, ఎస్టీ సెల్ పట్టణ నాయకులు భూక్యా శ్రీనివాస్, చుంచుపల్లి మండల యూత్ నాయకులు శనగ లక్ష్మణ్, రమూర్తి,జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ సందీప్,తదితరులు పాల్గొన్నారు.

